www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 25 | జనవరి | 2026
పేజీలు : 8

## ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలి




3 లో

# ఉమ్మడి జిల్లాలో బెల్ట్ జోరు..!




-గమ్మత్తు తనిఖీలు
-ఎంఆర్‌పిపై రూ. 50 వరకు అదనపు బాదుడు
-మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం
-చోద్యం చూస్తున్న ఎక్సైజ్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఉమ్మడి జిల్లాలో బెల్ట్‌షాపుల జోరు కొనసాగుతుంది. అసలు కంటే కొసరెక్కువ అన్నట్లు మద్యం దుకాణాల కంటే బెల్ట్ షాపు వ్యాపారమే లాభసాటిగా ఉండడంతో మద్యం దుకాణ యజమానులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్యం దుకాణాలను తమ మనుషులతో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మద్యం వ్యాపారానికి సంబంధించి నిబంధనలు తుంగలో తొక్కారు. ఎక్సైజ్ శాఖ మత్తులో జోగుతుండడంతో మద్యం విక్రయాలకు సంబంధించి కనీస నిబంధనలు పాటించడం లేదు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే కనిపిస్తున్నాయి. మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పికి మద్యం విక్రయించాల్సి రావడంతో మద్యం దుకాణ యజమానులు ఖరీదైన మద్యం కూడా బెల్ట్‌షాపుల ద్వారా విక్రయింపజేస్తున్నారు. బెల్ట్‌షాపుల యజమానులు రూ. 25 నుంచి రూ. 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బెల్ట్‌షాపుల నియంత్రణ పై కనీస దృష్టి లేదు. అతిచిన్న గ్రామంలో కూడా పెద్ద సంఖ్యలో బెల్ట్‌షాపుల్లో మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఖమ్మంకు అత్యంత సమీపంలోనే ఓ గ్రామంలో మిగతా 2లో..

## అక్రమ బెల్లం లారీ పట్టివేత



రూ.11 లక్షల విలువైన బెల్లం, పటిక స్వాధీనం

-ఒకరు అరెస్ట్.. మరొకరు పరార్
-ఇరువురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మహారాష్ట్ర నుంచి ఏపీ కి అక్రమంగా తరలిస్తున్న బెల్లం లారీని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో సీఐ సుంకరి రమేష్ వివరాలను వెల్లడించారు. శుక్రవారం రాత్రి మహారాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్ కు సారా తయారీ కి ఉపయోగించే నల్లబెల్లం తరలిస్తుండుగా కూసుమంచి మండలం లోని నాయకనూడెం వద్ద దాడులు చేసి పట్టుకున్నారు. అదే సమయంలో తనీఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులకు అనుమానం కలగటంతో లారి ని తనీఖీ చేశారు. నల్లబెల్లం గా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర, షిర్డి లాతూరు జిల్లా కు చెందిన షేక్ రసూల్ అనే లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తుండుగా, కర్ణాటక లోని బీదర్ జిల్లా, బసవ కళ్యాన్ కు చెందిన వ్యాపారి సాహెబ్ ఖాన్ పరారైయ్యాడు. ఆయన వద్ద నుంచి 21,420 కిలోల నల్ల బెల్లం, 200 కేజీట పటిక, లారీ, మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.11 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. లారీ విలువ సుమారు రూ.10 లక్షల వరకు మిగతా 2లో..

## శాస్త్రీయ విద్య కోసం సంఘటిత పోరాటం




-విద్యా సంస్కరణలు దేశానికి ప్రమాదం
-ప్రొ॥ లక్ష్మి నారాయణ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** శాస్త్రీయ విద్య కోసం సంఘటిత పోరాటాలు నిర్వహించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ॥ పి. లక్ష్మి నారాయణ పిలుపునిచ్చారు. విద్యార్థులు, మేధావులు కలిసి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పూనుకోవాలని ఆయన కోరారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 23వ మహాసభల్లో భాగంగా శనివారం ప్రతినిధుల సభ నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు పిడిఎస్‌యు జెండాను రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ఆవిష్కరించగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్ మిగతా 2లో..

# ఉమ్మడి జిల్లాలో 'బెల్ట్' జోరు..!

(మొదటిపేజీ తరువాయి)
45 బెల్ట్‌షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. బెల్ట్‌షాపులు మద్యం షాపులకు అత్యంత సమీపంలో ఉండటం గమనార్హం. మద్యం దుకాణాల్లో అడిగిన బ్రాండ్ లేదంటూ పక్కనే బెల్ట్ షాపుల్లో దొరుకుతుందని మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది దారి చూపుతున్నారంటే బెల్ట్‌షాపుకు, మద్యం దుకాణానికి ఉన్న లింక్ అవగతమవుతుంది. బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యాన్ని కూడా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. చుట్టూ గ్రీన్ మ్యాట్ కట్టి బార్లను తలపించే రీతిలో మద్యాన్ని విక్రయిస్తున్నారు. సిట్టింగ్ అవకాశం కల్పించడంతో పాటు ఆహార పదార్థాలను కూడా సరఫరా చేస్తున్నారు.



### పట్టణాల చుట్టూ బెల్ట్‌షాపులే :

ఒకప్పుడు బెల్ట్‌షాపులు గ్రామీణ ప్రాంతాలకే పరిమితమయ్యాయి. పట్టణాలు, నగరాల్లో మద్యం దుకాణాల్లోనే మద్యం ప్రియులు మద్యం కొనుగోలు చేసి సేవించే వారు. ఎక్సైజ్ శాఖ పుణ్యమా అని ఇప్పుడు నిబంధనలు మొత్తం గాలికి పోయాయి. వైన్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. వైన్ షాపుల వద్ద ప్రత్యేకంగా షెడ్లు నిర్మించి సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని దుకాణాలకు పర్మిట్ రూములు ఉన్నా పర్మిట్ లేని మద్యం దుకాణదారులు సైతం అదే పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇప్పుడు పట్టణాల్లో , నగరాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయాలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు అనే బేధం లేకుండా ఏ సందులో చూసినా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు. పాన్ బడ్డీల్లోనూ, కాకా హోటల్స్, కిరాణా షాపుల్లో కూడా మద్యాన్ని విక్రయిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అవగతం చేసుకోవచ్చు. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల పుణ్యమా అని పట్టణాలు, నగరాల చుట్టూ వందల సంఖ్యలో బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నగరాలు, పట్టణాల్లో పోలీసులు డ్రంక్ డ్రైవ్ టెస్టులు చేస్తూ మద్యం ప్రియులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తుండడంతో పట్టణాలు, నగరాల నుంచి చుట్టు పక్కల ప్రాంతాలకు వెళ్లేవారంతా నగరాలు, పట్టణాలకు వెలుపల మద్యం సేవిస్తున్నారు. ఒక ఖమ్మం నగరం చుట్టూ వందల సంఖ్యలో బెల్ట్‌షాపులు ఉన్నాయి. పైన పేర్కొన్న టీ స్టాల్స్, పాన్‌షాపులు, హోటల్స్‌తో పాటు దాబాల్లోనూ అనుమతులు లేకుండానే మద్యాన్ని విక్రయిస్తున్నారు. కొన్ని దాబా హోటల్స్ కేవలం మద్యం విక్రయాల కోసమే నగర శివార్లలో నిర్వహిస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకుంటే ఎలుక ఎక్కిరించిందన్న చందంగా ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో జోగుతుండడంతో మద్యం వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇక పోలీసులు కూడా అక్రమ వ్యాపారాల పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పెద్ద సంఖ్యలో వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా ట్రాఫిక్ పోలీసులు ఆ వైపు చూడటం లేదు. ఇల్లందు రోడ్డు సహా అన్ని మద్యం దుకాణాల వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రాత్రి వేళల్లో మద్యం సేవించిన వారు ఇష్టానుసారంగా వ్యవహరించడం చేస్తున్నారు. వాహనాల మధ్య నుంచి వెళ్లేందుకు సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

### గమ్మత్తు తనిఖీలు :

ఎక్సైజ్ శాఖ తనిఖీలు గమ్మత్తుగా ఉంటున్నాయి. బెల్ట్‌షాపులు, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించి ఏమైనా ఆరోపణలు రాగానే ఎక్సైజ్ శాఖాధికారులు తనిఖీలకు బయలు దేరుతారు. కాకపోతే ఇక్కడ తనిఖీకి బయలుదేరే ముందే సదరు మద్యం వ్యాపారులకు సమాచారం ఇస్తారు. తనిఖీలకు వెళ్లే లోపు అక్కడ అన్ని సర్దుకుని మద్యం సీసా కాదు దాని మూత కూడా కనపడదు. ఆరోపణలు అవాస్తవం అక్కడ బెల్ట్‌షాపులు ఎవరు నిర్వహించడం లేదని ఇవ్వాల్సిన ప్రకటన ఒకటి ఇచ్చి పుచ్చుకోవాల్సింది పుచ్చుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో బెల్ట్ షాపులకు సంబంధించి ఇటువంటి పరిస్థితి మునుపెన్నడు లేదు. మద్యం వ్యాపారులతో ఎక్సైజ్ శాఖాధికారులు కుమ్మక్కు కావడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విచ్చలవిడి మద్యం విక్రయాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస నియంత్రణ లేకపోవడంతో అధిక ధరలతో మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నారు.

### ఘర్షణలకు కేంద్రంగా బెల్ట్‌షాపులు :

బెల్ట్‌షాపులు ఘర్షణలకు అడ్డాలుగా మారుతున్నాయి. శుక్రవారం వి. వెంకటాయపాలెంలోని ఓ బెల్ట్‌షాపు వద్ద ఇద్దరు యువకులు ఘర్షణపడ్డారు. ఓ యువకుడు తనతో ఘర్షణపడిన మరో యువకునిపై పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు ప్రయత్నించాడు. చుట్టు పక్కల ఉన్నవారిపై సైతం పెట్రోల్ పడింది. నిప్పు అంటించేందుకు ప్రయత్నించగా పక్కన ఉన్న వారు అడ్డుకోవడంతో ఓ యువకుని ప్రాణం రక్షించబడింది. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఇటువంటివి ఉమ్మడి జిల్లాలోప్రతి రోజు ఎక్కడో ఒక చోట చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మత్తు వదలాల్సిన అవసరం ఉంది. గతంలో చాలా మంది అధికారులు ఇక్కడ పనిచేసిన అధికారులు వీలైనంత మేర బెల్ట్‌షాపులను కట్టడి చేసేందుకు ప్రయత్నం చేశారు. ఇప్పుడు అధికారుల తీరుతో పల్లెలకు పరిమితమైన బెల్ట్‌షాపులు పట్టణంలో కూడా జోరుగా ఏర్పాటవుతున్నాయి. ఇక శివార్లలో అడ్డు అదుపు లేకుండాపోయింది. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మద్యం వ్యాపారం గాడితప్పే అవకాశం ఉంది. ఘర్షణలు కూడా పెరిగి శాంతిభద్రతలకు ఇబ్బందికర వాతావరణం కలిగే అవకాశం ఉంది.

## శాస్త్రీయ విద్య కోసం సంఘటిత పోరాటం




(మొదటిపేజీ తరువాయి)
సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మహాసభలను ప్రారంభిస్తూ లక్ష్మినారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకు వచ్చేందుకు ప్రయత్నించాయని విద్యను వ్యాపారంగా మార్చివేస్తున్నారని ఆరోపించారు. విద్య వ్యాపారమయం కావడంతో నిరుపేద కుటుంబాలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆయన తెలిపారు. పాలకుల విధానాల కారణంగానే దేశంలో పేదరికం, నిరుద్యోగం, అణిచివేతలు పెరిగిపోతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలో రేషనలైజేషన్ పేరిట వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందని దీనితో పాటే ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధిని ప్రభుత్వం వదిలి వేసిందన్నారు. ఎంఎల్‌ఎ, ఎంపిల కాంట్రాక్ట్, కమిషన్ల కోసం, బహుళజాతి కంపెనీల లాభాల కోసం మాత్రమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నారని లక్ష్మినారాయణ తెలిపారు. అధికారంలోకి రాక ముందు బడ్జెట్‌లో 15 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ముఖం చాటేస్తుందన్నారు. మోడీ సర్కార్ తీసుకు వచ్చిన నూతన జాతీయ విధానం కారణంగా మొత్తంగా ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామిక లక్ష్యాలకు దూరంగా కాషాయికరణ జరుగుతుందని ప్రశ్నించలేని మెదళ్లను తయారు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా మారిందని ఆయన తెలిపారు. మత రాజ్యం స్థాపించాలన్న మోడీ కుట్రలను భగ్నం చేయగలిగే శక్తి విద్యార్థులకు మాత్రమే ఉందన్నారు. ప్రగతిశీల భావాజాలాన్ని వ్యాప్తి చేయాలని, దోపిడీని అడ్డుకునే విధంగా నేటి యువత తయారు కావాలని లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ప్రముఖ విద్యావేత్త, ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షులు ఐవి రమణారావు, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రాజు తదితరులు ప్రసంగించగా పిడిఎస్‌యు నాయకులు బి. నర్సింహారావు, యర్రా అఖిల్, కుమార్, ఎం. నరేందర్, రాకేష్, సాయి, పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మహాసభల సందర్భంగా అరుణోదయ కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, పాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఇందుమతి దంపతులకు స్వాగతం

ప్రజాపక్షం/వైరాః ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఇందుమతి దంపతులు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి ఆ పర్యటనను ముగించుకొని స్వదేశానికి వచ్చిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఇందుమతి దంపతులకు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నారపునేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, ఫణితి శ్రీనివాసరావు, ఫనితి సురేష్, ప్రశాంత్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.




## అక్రమ బెల్లం లారీ పట్టివేత



(మొదటిపేజీ తరువాయి)
ఉంటుందని పేర్కొన్నారు. బెల్లం ను రెండు ఆటోలలో బెల్లం ను దిగుమతి చేస్తున్న విషయం ను గుర్తించినట్లు తెలిపారు. ఒకరిని అరెస్ట్ చేయగా మరోకరుపరారైయ్యారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై టి.లత, ట్రైనీ ఎస్సై పృధ్వీరాజ్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీలక్ష్మి, రామారావు, వెంకటేశ్వర్లు, లాలు,హరిష్, బలరాం,సూనిత, సంపూర్ణ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## కలకోట, గన్నవరం రహదారికి నిధులు మంజూరు



ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రాతినిథ్యం వహిస్తున్న మధిర నియోజక వర్గంలో రహదారులకు మహార్ధశ పట్టింది. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మల్లు భట్టివిక్రమార్క మరో దఫా రూ.71.50 కోట్లను మంజూరు చేయించారు. అందులో భాగంగా బోనకల్ మండలం కలకోట గ్రామం నుంచి రాపల్లి మీదుగా గన్నవరం వెళ్లే రహదారికి రూ. 21 కోట్లను మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారిని నిర్మించనున్నారు. రాయపట్నం బ్రిడ్జి వద్ద నుంచి మోటమర్రి వెళ్లే రహదారికి రూ.16.60 కోట్లు, మధిర, నందిగామ రహదారి అభివృద్ధికి రూ. 6.40 కోట్లు మంజూరయ్యాయి. సత్తుపల్లి నియోజక వర్గంలోని మిట్టపల్లి, పెద్దకోరుకొండి రహదారి అభివృద్ధికి రూ. 22.50 కోట్లు, చిన్నకోరుకొండి, కిష్టారం, వైరా, నెమలి రహదారి అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మల్లు భట్టివిక్రమార్కకు ఆయా గ్రామల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంకు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో శిక్షణా పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు అందజేస్తారు. అక్కడి నుంచి ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. చైతన్య నగర్, ఆర్‌ఎస్ నగర్, పెద్దతండా, కెబిఆర్ నగర్, తెల్దారుపల్లి ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలి

**-గోడప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏడు మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వీటిలో ఆరు నుంచి 12 తరగతుల వరకు నాణ్యమైన విద్య మైనార్టీలకు అందించడం జరుగుతుందన్నారు. ఖమ్మంలోని మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివిన 38 మంది ఎంబిబిఎస్, 11 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనార్టీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనార్టీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల్లో సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణ కుమారి, ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నీ బ్యాగులను పటిష్టంగా భద్రపర్చాలి

**-ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సిసి కెమెరాల ఏర్పాటు**
**-గోడౌన్ మేనేజర్లతో అదనపు కలెక్టర్ సమావేశం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి శనివారం గన్ని సంచుల స్టాక్‌పై గోడౌన్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా రేషన్‌షాపులు, గోడౌన్ నుంచి అందుబాటులో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలన్నారు. ప్రతి రేషన్ షాపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలన్నారు. రవాణా సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్‌లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలన్నారు. ప్రతి రేషన్ షాపు నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌కు బ్యాగులు తరలించాలని, రాత్రి సమయంలో గన్ని బ్యాగుల స్టాక్ చోరీ జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వానాకాలంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పనిచేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాన్సెంట్రిక్స్ సంస్థతో ఎస్‌బిఐటి ఒప్పందం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా నిర్వహించబడుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐటి, అనుబంధ సేవల సంస్థ కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్‌తో ఎస్‌బిఐటి అటానమస్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి, విద్యార్థుల సమక్షంలో అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మంకు అంతర్జాతీయ సంస్థలను తీసుకువచ్చి తమ విద్యార్థులకు ప్రపంచ అధునీక సాంకేతిక పోకడలపై అవగాహన కల్పించడం అటానమస్ కళాశాలగా తమ బాధ్యత అని ఆయన తెలిపారు. క్యాంపస్ టు కార్పొరేట్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో సంస్థ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ డి. సందీప్ మాట్లాడుతూ ఏఐ వల్ల ఉద్యోగాల కొరత ఏర్పడదని ఉద్యోగ స్వభావం మాత్రమే మారుతుందని తెలిపారు. కృత్రిమ మేథా మానవ మేధాస్సులో ఒక చిన్న సృష్టి మాత్రమేనన్నారు. ఈ కృత్రిమ మేథాస్సు కూడా మానవ మేథాస్సును మించింది కాదని తెలిపారు. మారుతున్న కాలాన్ని బట్టి మనుషులు ముఖ్యంగా విద్యార్థుల ఆలోచనలు మారాలని అప్పుడే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగపర్చుకుంటారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ ఫార్చ్యూన్ 500 కంపెనీలైనా అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, ఊబర్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలే కాకుండా రెండు వేలకు పైగా క్లయింట్స్‌గా కలిగిన కాన్సెంట్రిక్స్ తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, వర్క్‌షాప్స్, ఉద్యోగ అవకాశాలకు అంగీకారం కుదిరిందన్నారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ సంస్థలతో తమ కళాశాల ఎంవోయు లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ హెచ్‌ఆర్ డి. సంతోష్, అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, ఇన్నోవేషన్ బాధ్యులు మురళీమోహన్, హెచ్‌వోడిలు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎస్‌లో జిల్లాను ఉన్నతస్థానంలో నిలపాలి

**-జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్)లో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని తెలిపారు. ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీకి సంబంధించి విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ ని కోలాస్ టి శాట్ ద్వారా సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వివిపాలెంలో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఈసిఆర్, ఎఫ్ఎల్ఎస్ ప్రోగ్రాం గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. మూడవ తరగతి విద్యార్థులను చదివించారు. మంచిగా చదివిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డిఈవో చైతన్య జైని మాట్లాడుతూ ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీకి సంబంధించి ఖమ్మం జిల్లాను దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదువుతూ అభ్యాసన ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీమన్నారాయణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని కొర్లబోడుతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ భూక్యా స్వాతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో క్రీడా దుస్తులు, నోటుపుస్తకాలు సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమ్లా నాయక్, ఈర్లపుడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా పుల్‌చంద్, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, అంగన్‌వాడీ టీచర్ రమా, దాతలు భూక్యా కృష్ణ, భూక్యా శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జోనల్ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను నూతన కమిషనర్ మున్వర్‌అలీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలపై వార్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా చేపట్టాల్సిన పనులపై పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి,వార్డు ఆఫీసర్లు కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కలిసిన కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్గా నూతన బాధ్యతలు స్వీకరించిన మున్వర్‌అలీని మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పెద్దతండాలోని 26వ వార్డులోని కార్యాలయంలో పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, వెంకన్న, కళ్లెం శేషిరెడ్డి, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

# గొర్రెల దొంగలను పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం గత కొన్ని నెలలుగా గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్న దొంగలను పోలీసులు శనివారం పట్టుకున్నారు. పల్లెగూడెంలో అనుమానస్పదంగా తిరుగుతుండటంతో గమనించిన గొర్రెలు పోయిన బాధితులు వారిని పట్టుకొని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. కాగా గొర్రెలు పోయిన యజమానులు తమ గొర్రెలకై పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీస్తున్నారు.

# రాఘవాపురంలో బల్లల వితరణ



**ప్రజాపక్షం/చింతకాని :** రాఘవాపురం గ్రామానికి చెందిన సిపిఐ సినియర్ నాయకురాలు కొల్లి సీతారావమ్మ ఇటీవల మరణించిన విషయం విదితమే. సీతారావమ్మ జ్ఞాపకార్థం ఆమె కూతుళ్లు గ్రామ కూడళ్లలో ప్రజలు కూర్చునేందుకు 10 సిమెంటు బల్లలు గ్రామంలో వేయించారు. వీటిని గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో వేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్, కుటుంబ సభ్యులు కొల్లి బాబు, కొల్లి రవికుమార్, కొల్లి కొండయ్య, కొల్లి నరసింహారావు, కనపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పోరులో సత్తా చాటుదాం



**ప్రజాపక్షం/ మధిర :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం స్వతంత్ర అభ్యర్థులు సత్తా చాటేందుకు సిద్ధం కావాలని, సంఘం మద్దతుదారులకు ఘన విజయాన్ని అందించేందుకు ముస్లిం ఐక్య సంఘం శ్రేణులు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ పిలుపునిచ్చారు. శనివారం సంఘం ముఖ్య నేతల సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మధిర మున్సిపాల్టీ ఎన్నికల్లో 13, 17, 18 వార్డుల్లో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం తరుపున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలుపుతామని తెలిపారు. మూడు వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేశామని త్వరలో వారి పేర్లు ప్రకటిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీలు తమను సంప్రదిస్తున్నాయని, స్థానిక పరిస్థితులు బలాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలుపుతామని అన్నారు. ఈసమావేశంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్.మహమ్మద్ గౌసుద్దీన్, సయ్యద్ రషీద్, మహమ్మద్ రియాజ్, మొహమ్మద్ నబీ, షేక్. జాఫర్, వాలే అబ్దుల్ హామీద్ పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ తల్లాడ : మండలంలో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గోపాలపేట సర్పంచ్ పి.సుధా రాణి తెలిపారు. శనివారం గోపాలపేట గ్రామంలో జరిగిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సూడికట్టిన, ఎదుగు దాని గర్భకోశ వ్యాధుల ఉన్న పశువులకు చికిత్స అందచేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నోరులేని జీవాల కోసం పశువైద్య సిబ్బంది గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో వైద్యులను సంప్రదించి పశువులకు సరైన వైద్యం అందించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, గోపాల మిత్రలు డి.వెంకటేశ్వర్లు. టి.వెంకటేశ్వర్లు, జి.రమేష్, దాసు, లక్ష్మణరావు, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీయల్ విజిట్ చేసిన మడుపల్లి విద్యార్థులు



ప్రజాపక్షం/ మధిర : పిఎంశ్రీ పథకం కింద మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా శనివారం అశ్వారావుపేటలోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి వ్యవసాయ రంగానికి సంబంధించిన అనేక అంశాలు ఆసక్తిగా పరిశీలించటం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యవసాయ కళాశాలకు చెందిన అధ్యాపక బృందం చక్కగా వివరిస్తూ వివిధ పంటలు వాటికి సంబంధించిన అంశాలను నేల రకాలు వాతావరణ సంబంధ అంశాలపై విశదీకరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ చందన, సంజన, సాయి దుర్గ, ఇతర అధ్యాపక సిబ్బంది అంశాలన్నింటిని దగ్గరుండి పర్యవేక్షిస్తూ వివరించారు. అదేవిధంగా సత్తుపల్లిలోని శ్రీ జలగంవెంకట్రావు కోల్డ్ కూడా విద్యార్థులు సందర్శించి కోల్డ్ ఎక్స్ట్రాక్షన్, మైనింగ్ తదితర అంశాలపై పరిశీలిస్తూ చక్కగా అవగాహన చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వ్యవసాయ పరిశోధన క్షేత్రం అసిస్టెంట్ డైరెక్టర్‌కి, ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారికి, జిల్లా పిఎంసి పాఠశాల కోఆర్డినేటర్లకు మడుపల్లి హెచ్ఎం తోట నర్సింహారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



ప్రజాపక్షం/వైరా: త్వరలో వైరా మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపద్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధమవుతుంది. పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, వైరా పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, నూకల వాసు పర్యవేక్షణలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వైరాలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ముత్తూట్ ఫిన్ కార్ప్ ప్రక్కన కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పోటీ చేయాలని ఆసక్తి ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు 25వ తేదీన పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తమ తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి తెలిపారు.

## విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం : ఎంఇఓ






ప్రజాపక్షం/వైరా: వైరా మండలం గన్నవరం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రూ.18వేలతో 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ అభినందనీయం అని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్‌కి చెందిన ఉపేందర్, రమేష్, అశోక్, అంజద్, యాదగిరి సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ చేయడం నిజంగా అభినందనీయమని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు పి.లత వారిని అభినందించారు. గత సంవత్సరం ఇదే మిత్రుల సహకారంతో విద్యార్థులకు షూస్ అందించి అభివృద్ధిలో విశేషమైన కృషి చేశామని, పాఠశాలలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరుగుదల గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలా తేడా కనిపించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, గన్నవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఏసు, ఏఏపిసి చైర్మన్ వజ్రమ్మ, పాఠశాల స్టాఫ్ శ్రీహరి, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణ

**-రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాల్లో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు పలు సూచనలు జారీ చేశామన్నారు. మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైనేజీ, అప్రోచ్ రోడ్లు, గుంటల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలన్నారు. మసీదుల వద్ద హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. మసీదుల, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మసీదుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీస్ శాఖ సూచనలు అందిస్తుందన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరా అందిస్తామన్నారు. మసీదుల వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సదర్లు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**-సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4,7,8 వార్డుల్లో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమ్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లులా భావించి పాలన కొనసాగుతుందని, వైరా మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం ఇప్పటివరకు రూ.70కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, మరి కొన్ని నిధులు తీసుకొచ్చి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్ సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, నారపునేనిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, ఫణితి సైదులు, పమ్మి అశోక్, ఫనితి శ్రీనివాసరావు, పొదిలి హరినాథ్, కొప్పురావూరి సుమంత్, వీరంశెట్టి సీతారాములు, బత్తుల శ్రీను, పోటు మధు, వల్లపు కొండలు, వేముల రత్నాకర్, రేచర్ల వెంకటేష్, పెద్దప్రోలు వెంకన్న, మిట్టపల్లి శ్రీనివాసరావు, కన్నెగంటి నగేష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణి



ప్రజాపక్షం/వైరా: త్వరలో జరగనున్న వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మున్సిపాల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణి పేరు ప్రధమంగా వినిపిస్తుంది. మాజీ ఎంపిపి, మాజీ జిల్లా దిశా కమిటీ సభ్యులు, ప్రస్తుతం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు సతీమణి కట్టా స్వరూపరాణి బిఆర్ఎస్ పార్టీ నుంచి చైర్‌పర్సన్ రాఘువులు ఉన్నారు. ఇప్పటికే మండలంలో కట్టా కృష్ణార్జున్‌రావు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ గెలుపే ధ్యేయంగా జిల్లా నాయకత్వంతో , రాష్ట్ర నాయకులతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో జిల్లా అధ్యక్షులు తాతా మధుతో ఎప్పటికప్పుడు పార్టీ పరిస్థితి వివరిస్తూ పార్టీలో జరిగే పొత్తుల వ్యవహారాన్ని తెలుపుతూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కైవసం చేసుకునే దిశగా గట్టిగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తూ ఉంది.



# కాంగ్రెస్ ఆదేశిస్తే జనరల్ వార్డుల్లో పోటీ చేస్తా..

**పార్టీ నిర్ణయమే శిరోధార్యం : వీరంశెట్టి**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆదేశిస్తే మున్సిపాలిటీలోని జనరల్ వార్డుల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు కాంగ్రెస్ వైరా పట్టణ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఉన్నట్లు తెలుస్తుంది. వీరంశెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఆ వార్డు నాయకులతో కలిసి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని ముందుకు నడిపించేందుకు అందరితో కలిసి ప్రయాణించాడు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉండదని భరోసా ఇచ్చాడు. ప్రస్తుతం మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే జనరల్ వార్డుల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని వీరంశెట్టి సీతారాములు తెలుపుతున్నాడు. ఇదే విషయమై వీరంశెట్టి సీతారాములును వివరణ అడుగగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి అనుగుణంగా పనిచేస్తానని వారు ఆదేశిస్తే జనరల్ వార్డుల్లో ఎక్కడ నుంచి అయినా తప్పకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పోటీ చేస్తానని సీతారాములు తెలుపుతున్నారు.

# గిరిజన మ్యూజియం ఆకట్టుకునేలా ఉంది..

**- స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్**



ప్రజాపక్షం/భద్రాచలం : గిరిజన జీవనశైలి, సంస్కృతి సాంప్రదాయాలు, అచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పర్యాటకులకు ప్రతిబింబించేలా, ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేయడం అభినందనీయమని స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలానికి చెందిన మెజిస్ట్రేట్ వెంకట్రావు కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనార్థం వచ్చారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవన విధానం ఉట్టిపడేలా, సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలిసేలా ట్రైబల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారని, పాతకాలపు వస్తువులు, పాత పనిముట్లు, అడవుల్లో జంతువుల వేటకు ఉపయోగించే పరికరాలు, కళాఖండాలుచాలా బాగున్నాయని తెలిపారు. చరిత్ర అందరికీ తెలిసేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో బోర్డులు ఏర్పాటు చేయడం పర్యాటకులను ఆకట్టుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/కారేపల్లి : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే ఈనెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో 24 మహాసభను నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మడంల కేంద్రమైన కారేపల్లిలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంగం ఆధ్వర్యంలో నిర్వహించే 24వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెలలో ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గుర్తింపు నిచ్చేందుకు ఆర్ఎంపి, పిఎంపిలకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం చేసుకొనేందుకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలలో గ్రామీణ వైద్యులకు భాగస్వామ్యం కల్పిస్తే గ్రామ స్థాయిలో పూర్తి విజయవంతం అవుతుందన్నారు. ఈ మహాసభలకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, ఖమ్మం జిల్లా డిఎంహెచ్‌ఓ రామారావు, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈనెల 25న జరిగే మహాసభకు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు, సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి బీరయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక మాఫియాని అరికట్టాలి

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), టిడిపి, బిజెపి డిమాండ్**

ప్రజాపక్షం/మణుగూరు: ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), టిడిపి, బిజెపి నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, వట్టం నారాయణ దొర, వై. పూర్ణచందర్ రావు, పున్నం. బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక, ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాల, అక్రమ సరఫరా పై ఉక్కు పాదం మోపాలని, కఠిన చర్యలు తీసుకోవడం వలన మాత్రమే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వ ఆదాయం పెంచవచ్చని 1.3.2025 న హైదరాబాదులో జరిగిన గనుల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఇది మంచి విషయమే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పినపాక నియోజకవర్గం లోని మణుగూరు పరిసర ప్రాంతాల్లో ఇసుక దోపిడీకి అవధులు లేకుండా పోయిందన్నారు. సొసైటీల పేరుతో బినామీ కాంట్రాక్టర్లు గోదావరి తీరంలో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, అక్రమ పద్ధతులు అనుసరిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, సొసైటీ సభ్యులను నష్టపరుస్తూ వారు మాత్రం కోట్లు గడిస్తున్నారు అన్నార్లు మీరు వాస్తవానికి 3.5 మీటర్ల మేటలనే తీయాలి కానీ హద్దు, పద్దు లేకుండా తీస్తున్నారు అన్నారు. వీరు తవ్వుకోవడం, అమ్ముకోవడం అనే విధ్వంసకర విధానంతో ప్రకృతి విధ్వంసానికి కారణం అవుతున్నారు అని అన్నారు. ఇసుక అక్రమ తోలకాల వల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయి యాసంగి పంటలకు పెనుముప్పుగా తయారైందన్నారు. మిషన్ భగీరథ లాంటి పథకాలతో త్రాగునీటి అవసరాలు తీర్చుకునేది కూడా గోదావరి జలాల తోటే అన్నారు. మన రాజ్యాంగం లోని 51 వ అధికరణ ప్రకారం నదులు, సరస్సులతోపాటు సహజ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యావత్ ప్రజానీకంపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1996, పర్యావరణ ప్రభావ అంచనా 2006 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతులు పొందిన నిర్దేశిత ప్రాంతాల్లోనే ఇసుక తవ్వకాలు జరపాలన్నారు. ఇది సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ ఇసుక అక్రమ తవ్వకాలను నివారించాలంటే, సహజ వనరులను రక్షించుకోవాలంటే ప్రభుత్వమే ఇసుక తవ్వకాలను జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులు నిర్వహించడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతూ, కాంట్రాక్టర్లు కోట్లు గడిస్తున్నారు అన్నారు. పర్యావరణం దెబ్బతింటుంది అన్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే కలిసి వచ్చే అన్ని పార్టీలను, ప్రజాసంఘాలను అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే..


ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు ఏరియా లో విధులు నిర్వర్తిస్తూ పనిలో ఎంతో నిబద్ధతతో వృత్తి నైపుణ్యత చూపుతూ అంకిత భావంతో పని చేస్తున్న మణుగూరు ఏరియా ఉద్యోగులలో ఈ క్రింది వారిని రిపబ్లిక్ డే 2026 సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా, ఉత్తమ అధికారిగా, ఉత్తమ సింగరేనియన్ గా సత్కరించుటకు ఎంపిక చేయడం జరిగింది. ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియస్ స్పెషల్ అవార్డ్ (ఉత్తమ అధికారి) స్పెషల్ అవార్డ్ (ఉత్తమ ఉద్యోగి) ఉత్తమ ఉద్యోగి జే. వీరభద్రుడు, ప్రాజెక్ట్ ఇంజినీర్, పికేఓసి, కునుసోత్‌బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసిఉత్తమ అధికారిగా డి. రమణ రెడ్డి, మేనేజర్ ఆపరేషన్స్, పికేఓసి ఉత్తమ ఉద్యోగులు ఆర్. చంద్రశేఖర్, జూనియర్ అకౌంటెంట్, ఫైనాన్స్ విభాగం సంకెల్ల నాగ రాజు, ఈపి ఆపరేటర్, పికేఓసి ఎండి. ఉమర్, ఫోరెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్), పికేఓసి గాలి శ్రీనివాస్ రావు, ఫోరెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్) డిహెచ్ , గోగుల కృష్ణం రాజు, అస్సిటెంట్ ఫోరెమెన్ (మెకానికల్), బండి మురళి మోహన్, దార జాన్ వెస్లీ ,అసిస్టెంట్ స్పార్ట్స్ సుపర్వైజర్,కన్వేయర్ ఆపరేటర్, పర్సనల్ డిపార్ట్మెంట్, జిఎంఎంఎన్ ఆటసికెపియూజికెసి హెచ్విఆఫీస్‌ఉత్తమ ఉద్యోగులను తేదీ: 26.01.2026 శుక్రవారం ఉదయం భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ ప్రాంగణంలో జరిగే గణతంత్ర దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతులమీదగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందచేసి సత్కరించబడును. అలాగే ఉత్తమ సింగరేణియస్, ఉత్తమ అధికారి అవార్డ్ గ్రహీతలకు కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో సీఅండ్ఎండి డి. కృష్ణ భాస్కర్, ఐఏఎస్ చే బహుమతి ప్రధానం, సన్మానం జరుగుతుందని అధికార ప్రతినిధి అండ్ డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



ప్రజాపక్షం/బూర్గంపాడు: ద్విచక్ర వాహనంపై డొంకరాయ్ నుండి ఖమ్మంకి అక్రమంగా 3.2 కిలోల గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను సారపాక పల్లె ప్రకృతి వనం దగ్గర బూర్గంపాడు ఎస్ఐ నాగబిక్షం పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ డొంకరాయ్ నుండి ఖమ్మంకి అక్రమంగా 3.2 కిలోల సుమారు విలువల 1,63,000 రూపాయల గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకోవడం జరిగిందని, పట్టుబడి వారి వివరాలు ఎస్‌కే సాధీక్ ఖమ్మం, సయ్యద్ మౌలాలి జానకిపురం బోనకల్, బెజవాడ గోపి జానకిపురం బోనకల్, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ పాపారావు, కానిస్టేబుల్స్ సురేష్ నాయుడు, మంగీలాల్ ఉన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా రాజేశ్వరరావు



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా రాజేశ్వరరావు నూతనంగా బాధ్యతలను తీసుకున్నారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్ధార్ రాజేశ్వరరావుకి తహసీల్ధార్ మణిధర్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్ధార్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఇదే తహసీల్ధార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం డిప్యూటీ తహసీల్ధార్‌గా రావడం సంతోషంగా ఉందని అన్నారు.

## గ్రామ పంచాయతీ బిల్డింగ్ సందర్శన




ప్రజాపక్షం/అశ్వాపురం: చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయితీలో నిర్మాణంలో ఉన్న పంచాయితీ బిల్డింగ్‌ను సర్పంచ్ కొర్సా అలివేలు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ శనివారం సందర్శించారు. గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంఎల్ఏ రేగా కాంతారావు ఆధ్వర్యంలో కొత్త గ్రామ పంచాయితీలకు పంచాయితీ బిల్డింగులు మంజూరు చేయడం జరిగిందని, ఈ బిల్డింగ్ మొదలు పెట్టి రెండు సంవత్సరాలు అవుతున్న పూర్తిగా నటువంటి సందర్భంలో బిల్డింగ్‌ను పరిశీలించి, నెల రోజుల్లో బిల్డింగును అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీర్ అధికారులను కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగింది. వారు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శాంతి, పాల్గొన్నారు.

## వ్యాపారులతో సర్పంచ్ సమావేశం



ప్రజాపక్షం/అశ్వాపురం: మొండికుంట గ్రామ పంచాయితీ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణ యజమానులతో గ్రామ పంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సర్పంచ్ అధ్యక్షతన జరిగి, గ్రామ అభివృద్ధి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై కీలక తీర్మానం ఆమోదం పొందింది. ఈ సమావేశంలో మెయిన్ రోడ్డుపై ఉన్న హోటల్ యజమానులు, బట్టల షాప్ యజమానులు, చికెన్ షాప్ యజమానులు, మోటార్ బైక్ మెకానికులు, ఆటో మొబైల్ ఫాస్ యజమానులు తదితర వ్యాపారులు పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్యలు, వ్యాపార దుకాణాల ముందు ఉన్న అడ్డంకులు తొలగింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ చెల్లమల్ల శివ, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని తీర్మానించారు.

## మేయర్ బరిలో మంజుల



ప్రజాపక్షం/ కొత్తగూడెం : మున్సిపల్ కార్పోరేషన్ కొత్తగూడెం మేయర్ బరిలో బానోత్ మంజులాబాయి ఉన్నారు. డిగ్రీ వరకు చదువుతున్న ఆమె ప్రస్తుతం కార్పోరేషన్ పరిధిలోని పాల్వంచలో నివాసం ఉంటున్నారు. ప్రజా సేవల చేయాలనే సంకల్పంతో గృహిణిగా ఉన్న తాను తొలిసారి రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. తనకు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలతో మంచి సత్సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. తన భర్త బానోత్ బిక్కూలాల్ నాయక్ పాల్వంచ, కొత్తగూడెం మండలాల పరిధిలో రెవెన్యూశాఖలో పలు హోదాల్లో ఉద్యోగం చేశారని, ఆయనకు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయని మంజుల తెలిపారు. ప్రజాసేవ చేయాలని ఏకైక సంకల్పంతో తాను మేజర్ స్థానానికి పోటి పడేందుకు సిద్ధంగా ఉన్నానని, తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# టియుడబ్ల్యూజె (ఐజెయు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

**-యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. శనివారం ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాయకులకు, జర్నలిస్టులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనాచారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. శనివారం వీడియోస్ కాలనీలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు, చేనేత కార్మికులను వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి నుంచి విముక్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. పాత అప్పులు తీరడం ద్వారా బ్యాంకుల నుండి కొత్త అప్పులు పొందే అవకాశం కలిగిందన్నారు. కార్మికుల ఖాతాల్లో నేరుగా ఈ మాఫీ నిధులను జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు తోట వీరభద్రం, పెండెం జనార్ధన్, కుసుమ హన్మంతరావు, పులిపాటి సంపత్, చందా వీరభద్రం, జి. శ్రీనివాస్, కె. రమేష్, సంగిశెట్టి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, ప్రసన్నకృష్ణ, ఎన్. సతీష్, ఎం. శివ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో 2026-27 అడ్మిషన్ల ప్రారంభం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** స్థానిక గుడిపాడు రోడ్డులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిసి, బైపిసి ఇంగ్లీష్ మీడియం) అడ్మిషన్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం మైనారిటీ పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా మైనారిటీ విద్యాసంస్థల సమన్వయ అధికారిణి అరుణకుమారి అడ్మిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ కే. వెంకట్రామయ్య మాట్లాడుతూ విద్యే అభ్యున్నతికి మార్గమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత గురుకుల విద్యా సంప్రదాయానికి ఉదాహరణగా నలంద విశ్వవిద్యాలయంను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కే. సీతారాములు, ఏఎంసీ ఛైర్మన్ ఆనంద్, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మైనారిటీ పెద్దలు కమల్ పాషా, మసీదు కమిటి ఛైర్మన్ రసూల్, మజీద్ ఉర్ రహమాన్ షేక్ రియాజ్ ,లక్మోజీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట పురపోరులో గులాబీజెండా ఎగరవేయాలి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** త్వరలో జరుగనున్న అశ్వారావుపేట పుర పోరులో గులాబీ జెండాను ఎగురవేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శనివారం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అశ్వారావుపేట ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు కలిసి శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సైనికుల్లా పనిచేసి పార్టీని విజయ పథంలో నడిపించాలని కోరారు. గత పదేళ్ల కేసిఆర్ పాలనలోనే అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే రాబోయే మున్సిపాల్టీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో 100పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ వంటి పనులు ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచాయని వివరించారు. పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేల్లో అశ్వారావుపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని, త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇక్కడ పర్యటించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, కేసిఆర్ పాలనలోనే అభివృద్ధి చెందుతుందని ప్రజలు నమ్ముతున్నారని, త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల విజయం కోసం కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకల మధ్య సంపూర్ణ సమన్వయం ఉందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం నాయకులందరూ కలిసి ఇటీవల మృతి చెందిన కొల్లి కిరణ్ తండ్రి లాజర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. లాజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు ఆకుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మున్సిపాల్టీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా చిక్కం గోపాల్‌కృష్ణ నివాసానికి వెళ్లి స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఎంపి వద్దిరాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఎ సండ్ర వెంకట వీరయ్య, ఇతర ముఖ్య నాయకులు ఎంపి వద్దిరాజును శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గ్రంథాల సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, ఉప్పల వెంకట రమణ, బెల్లం వేణుగోపాల్, గిరిబాబు, కార్పొరేటర్లు, మగ్బూల్, కూరాకుల వలరాజు, దండా జ్యోతిరెడ్డి, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, రామారావు, షకీనా, పగడాల నరేందర్, సతీష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేయర్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మేయర్ స్వగ్రామంలో నిర్వహించిన వేడుకలకు డివిజన్‌కు చెందిన ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగరాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తన పట్ల నగర ప్రజలకు ఉన్న ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.రాగమయి దయానంద్ శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్రూ రామారావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని, స్థానిక రాజకీయ పరిణామాలపై చర్చించారు.అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సందీప్ గౌడ్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజలరాణి తదితరులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వేపకుంట్ల సర్పంచ్ పోట్లపల్లి రమాదేవి రాజా తెలిపారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఆట పాటలతో విద్య నేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సర్పంచ్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సర్పంచ్ తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దారా శ్యామ్, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు రోడ్డు భద్రత అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మధిర రూరల్ సిఐ డి.మధు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుని సంతోషంగా జీవించాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్సై వెంకన్న, పిహెచ్‌సి వైద్యాధికారి , పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పాఠశాల క్రీడలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఐటిడిఏ భద్రాచలం పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో కిన్నెరసాని క్రీడా పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రీడలు శనివారం ముగిశాయి. ఈ సంధర్భంగా పిఓ బి. రాహుల్, డిప్యూటీ డైరెక్టర్ అశోక్ క్రీడాకారులతో ఆటలాడి ఉత్తేజ పరిచారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సంధర్భంగా పిఓ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వాహణలో ఉంటూ గిరిజన విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మానసినక ఉల్లాసం, వారిలో ఒత్తిడి జయించేందుకు క్రీడలను నిర్వహించామని తెలిపారు. క్రీడలు మానసిన ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దృఢత్వం కలిగిస్తాయన్నారు. మహిళా ఉపాధ్యాయులు ఆడిన ఆటలు అందరిని ఆకర్షించాయని, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారనటానికి నేడు జరిగిన క్రీడలు నిదర్శనమన్నారు. గిరిజన విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో నావంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. గిరిజన విద్యార్థులు విద్యలో రాణించేందుకు పలు విధాల ప్రణాళికలు తయారు చేసి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. వాలీబాల్ పురుషుల విభాగంలో భద్రాచలం, మహిళల విభాగంలో దమ్మపేట, టెన్నికాయిట్ పురుషుల



మొదటి, ద్వితీయ స్థానాలలో భద్రాచలం టీం, ఖమ్మం బిటీంలు నిలిచాయి. 50 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానం బి. దశరథ్, ద్వితీయ స్థానం బి. సేన, మూడవ స్థానంలో రాకేష్‌లు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి విజయలక్ష్మి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసిఎంఓలు రాములు, కే. రమేష్, దమ్మపేట ఏటిడివో చంద్రమోహన్, ఇల్లందు భారతీదేవి, వైరా పి.రమేష్, ఖమ్మం సత్యావతి, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, ఏఎస్ఓలు కే. వెంకటనారాయణ, ఎస్. నాగేశ్వరరావు, పిజిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పిడి, పిఈటీలు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎంఎల్ఏ జారె

**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండలంలో ఎంఎల్ఏ జారే ఆదినారాయణ పర్యటించారు. శనివారం ముందుగా కొత్తగంగారం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన సుంకిపాక శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ప్రభుత్వం నుండి మంజూరయ్యే ఇందిరమ్మ ఇల్ల పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంజా రమేష్‌ని పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. తదుపరి పాత గంగారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుడు మిడియం ముత్యాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం తాళ్లపాయి గ్రామంలో రూ 20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ





పంచాయితీ కార్యాలయాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ పనిముట్లను లబ్దిదారులకు అందించి రైతులకు అండగా నిలిచారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటే ప్రజాస్వామ్యానికి మూలం

## ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాలియా

**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైన ఆయుధమని దాన్ని ఉపయోగించుకొని ప్రజా అవసరాలు కనుగుణంగా పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చని, దాని ప్రాధాన్యతను సక్రమంగా తెలుసుకొని ఉపయోగించుకుంటే భారత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్, సోషల్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని గ్రామంలోని ప్రజలతో చర్చించి ఓటు యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును తమ యొక్క ముఖ్యమైన బాధ్యతగా భావించి ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని కోరారు. రాజ



నీతి శాస్త్ర అధ్యాపకురాలు కారం శిరీష మాట్లాడుతూ ప్రాచీన కాలంలో రాచరిక, నిరంకుశ ప్రభుత్వాల పరిపాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటన్నిటిని ఎదుర్కొని ప్రజాస్వామ్యతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఎందరో అనేక త్యాగాలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. ముఖ్యంగా యువత ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని మన బాధ్యతను సక్రమంగా నిర్వహించి మంచి సమాజాన్ని నిర్మించే ప్రయత్నంలో ముందుండాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ రమేష్ బాబు, అధ్యాపకులు వీణ, డాక్టర్ పి భాస్కరరావు, డాక్టర్ అశోక్ శివ కుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, బూర్గుల సతీష్, సోడే నవీన్ కుమార్, శ్రీ కళ, స్నేహ మరియు అధ్యాపకేతర సిబ్బంది తలక్ ఆరా, నరసింహారావు, సుజాత పాల్గొన్నారు. కార్యక్రమం తర్వాత విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదుపరి విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది.

# ఘనంగా బాలికా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మిలు అని పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. పద్మ అన్నారు. పాల్వంచ లక్ష్మీదేవిపల్లిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలికా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆడపిల్లను బతకనిద్దాం, ఎదగనిద్దామన్నారు. బాలికల పట్ల సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. అమ్మాయి అని తెలిసిన వెంటనే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిల పట్ల విధిస్తున్న ఆంక్షలు, వివక్ష లాంటి పరిస్థితులను రూపుమా



పాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిజి టిడబ్ల్యూఆర్‌డిసి లెక్చరర్‌లు, మణుగూరు డిగ్రీ కళాశాల బి. ప్రవల్లిక, అపర్ణ, కళాశాల సీనియర్ అధ్యాపకులు అరుణ కుమారి, డి. రమేష్, వేముల కామేశ్వరరావు, శెట్టి స్వరూపరాణి, కొండలరావు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, పొరెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పర్వీన్, ఎన్. శ్రీదేవి, పవన్, రమేష్, విమల, కరీమ, దీపక, వకుల హారిక, ఈ.శ్రీను, భాను ప్రవీన్, బాబ్జిఖాన్, రాజ్‌కుమార్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లలకు చదువు ఎంతో ముఖ్యం

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** ఆడ పిల్లల చదువు సమాజానికి ఎంతో అవసరమని, వారిని చదువుకోనిద్దామని ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రామవరం ఏకలవ్య పాఠశాలల్లో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుందామని చూస్తుంటారని, బాల్య వివాహలం చేయడం ద్వారా బాధ్యత తీరిపోయింది అనుకుంటే తప్పని చెప్పారు. ఆడి పిల్లలను మంచిగా చదివించడం ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, సమానత్వం వస్తుందని, విపత్కర పరిస్థితుల్లో ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడే శక్తి సామర్థ్యాలు వస్తాయని అన్నారు. మనిషి జీవితాన్ని అందంగా మార్చేది చదువొక్కటే అని, అలాంటి చదువు ఆడ పిల్లలకు ఎంతో అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రినిస్పల్ విజయ, ఉపాధ్యాయునీలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా చర్యలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రజల దాహార్తి ని తీర్చేందుకు తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆచార్లగూడెం సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ పేర్కొన్నారు. పంచాయతీ లో శనివారం తాగునీటి సరఫరా కు శాశ్వత పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. ప్రతీ ఇంటికి తాగునీటి ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అన్ని వీధులలో శుద్ధజలం ను అందించే పనులను శర వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు పాలకవర్గం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పివికే-5 నూతన పిట్ కార్యదర్శిగా భూక్యా రమేష్

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** పివికే5 నూతన పిట్ కార్యదర్శిగా భూక్యా రమేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో నూతన పిట్ కార్యదర్శిని గని అధికారులకు శనివారం పరిచయం చేసి నియామకపు పత్రాన్ని గని మేనేజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో పిటి కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం భూక్యా రమేష్‌కు గని కార్మికులు శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని అన్నారు. తనకు పిట్ కార్యదర్శిగా నియమించినందుకు ఏఐటియూసి అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, నాయకులు రామచందర్, సందీప్, సుమన్, కోటేశ్వరరావు, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మేడారంకు ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 27 నుండి 30 వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పరుస్కరించుకుని ఆదివారం నుండి భద్రాచలం, పాల్వంచ ప్రాంతాల నుండి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు తిప్పనున్నట్లు భద్రాచలం ఆర్‌టిసి డిపో మేనేజర్ పి జంగయ్య తెలిపారు. భద్రాచలం నుండి మేడారం వరకు ఫుల్ టిక్కెట్ ధర రూ.300 కాగా, హాప్ టిక్కెట్ ధర రూ.150 ఉంటుందని, పాల్వంచ నుండి ఫుల్ టిక్కెట్ రూ.310 కాగా, హాఫ్ టిక్కెట్ ధర రూ.170గా ఉంటుందని తెలిపారు. 50 మంది ప్రయాణికులు ఉంటే ఇంటి వద్ద నుండే మేడారం వరకు బస్సు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సదుపాయాన్ని మేడారం జాతర భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9505198590, 930612253, 9553990399,9885148415 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని డిఎం సూచించారు.



# ప్రెస్‌క్లబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/భద్రాచలం :** సీతారామ ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం 2026 క్యాలెండర్‌ను ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ మేరకు స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో శనివారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో డా.తెల్లం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే పాత్రికేయుల పాత్ర అభినందనీయం అన్నారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్లబ్ సభ్యులు నిజాయితీ, నిబద్ధతతో వార్తలు సేకరించి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు గిరి ప్రసాద్, గౌరవ సలహాదారులు కోడూరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జ్ఞానేందర్, కార్యవర్గ సభ్యులు కృష్ణ, కిరణ్, దిలీప్, శ్రీశ్రీ, సీనియర్ ప్రెస్‌క్లబ్ సభ్యులు చారుగుళ్ల రమేష్, పి సత్యానంద్, నర్సింహారావు, శ్రీనివాస్, కాటా సత్యం, శివ, అఖిల్, రామకృష్ణ, సతీష్, వెంకట్ మదార్, జగన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి స్కూల్ బస్సులు నడిపించాలి

**-జీఎంకు వినతి పత్రం అందజేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి**





**ప్రజాపక్షం/ఇల్లందు:** గత మూడు నెలల నుండి సింగరేణి స్కూల్ బస్సులు ఆపివేయడం మూలాన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారని బస్సులు నడిపించాలని స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకి ఏఐటీయూసి నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా బస్సులు ఆపివేదయం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులను సీజ్ చేయడం జరిగిందని వాటి స్థానంలో యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలిసిన అవసరం ఉంది, కానీ నేటికీ యాజమాన్యం చేయకపోవడం వల్ల విద్యార్థులు సొంత ఖర్చులతో స్కూలుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని ఇల్లందు మండలంలో 21 ఫిట్, 24 ఏరియా, సట్ఫిట్ బస్తి, సబ్ జైల్ బస్తి, ఇల్లందు టౌన్ నుండి విద్యార్థులు స్కూలుకు హాజరవుచున్నారని, వారు ఆర్థిక వేసులుబాటు లేని వారు చాలా మంది ఉన్నారన్నారు. స్కూలుకు రావడం కోసం ఒక్కొక్క విద్యార్థి సుమారుగా 1500 రూపాయలు ఆటోలకు చెల్లించి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, క్లర్కల్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, ఏఐటియూసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, తిలక్‌నగర్ ఉప సర్పంచ్ షేక్ ఖాసీం, వార్డు మెంబర్ బాషపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి




**ప్రజాపక్షం/ఇల్లందు:** చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ఇల్లందు బీసీ జేఏసీ ఛైర్మన్ దండు రామచందర్ అన్నారు. శనివారం పట్టణంలోని 3,4,5,6,7 వార్డులలో బహుజన చైతన్య యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ సంఘాలు ఇల్లందు జేఏసి ఛైర్మన్ దండు రాంచందర్ మాట్లాడుతూ రాజకీయాలలో బీసీల ప్రాధాన్యత పెరగాలనీ, త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీసీలు రాజకీయ, ఆర్థిక అసమానతలు ఎదుర్కొంటున్నారని వారందరిని చైతన్య పరిచి సమాజంలో ఉన్నతమైన వ్యక్తులగా తీర్చిదిద్దటమే లక్ష్యమని పేర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యాంగా వ్యవహరిస్తున్న కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీలో ఉండే బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బహుజనులు ఉన్నప్పటికీ ఓటు బ్యాంకుగానే ఉండిపోతున్నారని, మనం ఐక్యంగా ఉంటే శాసించే స్థాయికి ఎదుగుతామని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బాణాల శ్రీను, కోడి రాజేందర్, మామిడి శివ, మునాఫ్, బండి సతీష్, కోర్లపాటి కిరణ్, లక్ష్మణ్, శేషు, విక్కీ, గోపి, పలువురు బీసీ రిజర్వేషన్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# జియో సిగ్నల్ సమస్యతో వినియోగదారుల అవస్థలు..!



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల పరిధిలో జియో మొబైల్ టవర్ ఏర్పాటు చేసినప్పటికీ, సిగ్నల్ మాత్రం అందని ద్రాక్షగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం ఒక ప్రముఖ టెలికాం సంస్థ ఇక్కడ ఆధునిక టవర్‌ను నిర్మించి, 4 జీతో పాటు 5జీ సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చింది. అయితే వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని వినియోగదారులు అంటున్నారు. టవర్ ఉన్నా సరైన నెట్‌వర్క్ సిగ్నల్ లేకపోవడంతో ఫోన్ కాల్స్ తరచూ డ్రాప్ అవుతున్నాయని, ఇంటర్నెట్ సేవలు నెమ్మదిగా ఉండటంతో ఆన్‌లైన్ పనులు, విద్యార్థుల చదువులు, వ్యాపార లావాదేవీలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వారు వాపోతున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ పని చేయకపోవడం ఆందోళన కలిగించే అంశంగా మారిందని పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు విస్తరించాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు ఇది విరుద్ధమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు ఈ సమస్యపై ఎలాంటి స్పష్టమైన పరిష్కారం కనిపించలేదని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని వినియోగదారులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు, టెలికాం సంస్థ ప్రతినిధులు స్పందించి వెంటనే సాంకేతిక లోపాలను సరిదిద్ది, కరకగూడెం మండల ప్రజలకు పూర్తి స్థాయిలో సిగ్నల్ అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు నందు ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్‌నగర్, సుందరయ్యనగర్‌లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, కాంగ్రేస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, కట్ల సంతోష్, పొదిలి హరినాథ్,చెరుకూరి శ్రీధర్, కట్ల సంతోష్, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్యచౌదరి, ఎస్టీ అన్వర్ పాషా పాల్గొన్నారు.

# దుమ్ము ధూళీ నుండి రక్షించాలని రాస్తారోకో



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట పట్టణ ప్రజలు దుమ్ము దూళితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుమ్ము దూళి నుంచి పట్టణవాసులను కాపాడాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణవాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి అశ్వారావుపేట పట్టణంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఈ విస్తరణ పనుల వలన రింగ్ రోడ్డు నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే ఇరుకపక్కల ప్రజలు, వ్యాపారస్తులు, చేతి వృత్తిదారులు దుమ్మూదూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# న్యాయవాదుల శిక్షణా తరగతులు విజయవంతం




**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో శనివారం వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులు విజయవంతమయ్యాయి. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా రిటైర్డ్ జడ్జి ఆనందరావు హాజరై వివిధ కేసులు, సెక్షన్లు తదితర విషయాలను బోధించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్‌కు పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్‌రావు, ఐఏఎల్ నాయకులు పోట్ల మాధవరావు, షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, జివి లక్ష్మి నారాయణ, పట్టాభి, శరత్‌బాబు,రామాంజనేయులు,సతీష్‌బాబు పాల్గొన్నారు.

# మిస్ట్ కళాశాలలో డిజిట్ ఐటి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

**27 మంది విద్యార్థుల ఎంపిక**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని కొత్తూరులో గల మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్, ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు డిజిట్ ఐటి (మాదాపూర్, హైదరాబాద్) సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీటెక్ విద్యార్థులలో అత్యంత ప్రతిభ కనబరిచిన 20 మందిని ఐటి ఇంటర్న్‌షిప్‌కు, ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులలో 7 మందిని రూ.2.40 లక్షల వార్షిక వేతనంతో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. రామచంద్ర రావు, ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ టీ. రాఘవ రాజు, వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రోడ్డు ప్రమా దాల నివారణే లక్ష్యంగా సత్తుపల్లి పట్టణంలోని జివి షాపింగ్ మాల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భా గంగా రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్‌లో పనిచేసే సిబ్బంది అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే వాటి అమలుపై యాజమాన్యాలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదే విధంగా పట్టణంలోని కమర్షియల్, బిజినెస్ సంస్థలు, కళాశాలలు, పాఠశాలల ఫ్యాకల్టీతో పాటు ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు, ప్రమాద మరణాలు తగ్గించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** డ్రైవర్స్ డే సందర్భంగా సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో వ్యవహరిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చునన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని డ్రైవర్లకు ఈ సందర్భంగా సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి సత్తుపల్లి డిపోలో ప్రతి ఒక్క డ్రైవర్కు గులాబీ పూలు అందజేసి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఆదాయానికి కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.సాహితి ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/బోనకల్ :** బోనకల్ మండలం జానకీపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన ఆళ్ల మోహన్‌రావు(73) తన ద్విచక్ర వాహనంపై పెద్దబీరవల్లి నుండి బోనకల్ వైపు వెళ్తుండగా వైరా నుండి వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొనడంతో మోహన్‌రావుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న అక్కడికి చేరుకుని పంచనామ నిర్వహించి మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.